క్లుప్తంగా

నేడు రక్తదాన శిబిరం

పీలేరురూరల్ : దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ప్రభుత్వాస్పత్రికి ప్రాంగణంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు దావూద్ కోరారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మల్లయ్యకొండపై భక్తుల రద్దీ



ప్రత్యేక అలంకరణలో మల్లికార్జునస్వామి

తంబళ్లపల్లె: మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండపై వెలసిన శ్రీభ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ పెరిగింది. పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు స్వామి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈఓ మునిరాజ, కొండకిట్టల ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



విద్యార్థులకు చేనేత బ్యాగులు పంపిణీ చేస్తున్న దాతలు

కురబలకోట: మదనపల్లె హ్యాండ్ లూమ్స్ వర్కర్స్ అసోసియేషన్ నేతృత్వంలో రిషివ్యాలీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు ఆర్‌ఈసీ శాటిలైట్స్ పాఠశాలల విద్యార్థులకు 250 చేనేత బ్యాగులను సోమవారం పంపిణీ చేశారు. చేనేత కార్మిక యూనియన్ అధ్యక్షులు కె. శ్రీనివాసులరెడ్డి సహకారంతో వీటిని పంపిణీ చేశారు. జయరామ్, రామ్మోహన్, రఘుపతి నాయుడు, భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేజారి తిమ్మరాయుడు, నరసింహులతో పాటు ఆర్‌ఈసీ నిర్వాహకులు రమా పద్మనాభరావు, వేణు, కళావతి, జాఫర్‌బాషా పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీగిరీష

పీలేరు : ఆరోగ్యమే మహాభాగ్యమని తలుపుల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీగిరీష, డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు మంచి జీవనశైలి- మనకెంతో మేలు అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ మంచి జీవనశైలి అలవర్చుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ నిత్య వ్యాయామం చేస్తే రోగాలకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లోకేశ్వరి, డిప్యూటీ హెచ్‌ఈవో కొండయ్య, ఏఎన్‌ఎం కృష్ణమ్మ, సీహెచ్‌వో లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల లీజుపై అవగాహన సదస్సు

పీలేరురూరల్ : కలికిరి ఆర్టీసీ బస్టాండ్ ఖాళీ జాగా 15 సంవత్సరాలకు బీవోటీ కింద లీజుకు ఇవ్వడానికి అవగాహన సదస్సు మంగళవారం ఉదయం 11 గంటలకు కలికిరి బస్టాండ్‌లో జరుగుతుందని పీలేరు డిపో మేనేజర్ బి. నిర్మల తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కలికిరి బస్టాండులో 629 చదరపు అడుగుల స్థలం ఉందని, ఆసక్తిగల వ్యాపారస్తులు అవగాహన సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

సమ్మె జయప్రదం చేయండి



శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న యూనియన్ నాయకులు

పీలేరు : కార్మికుల సమస్యలపై అఖిలభారత సమ్మెలో భాగంగా బుధవారం పీలేరులో జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి.వి. రమణ కోరారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటరామయ్య, చిట్టెమ్మ, రమణ, రాజేశ్వరి, సరోజ, శ్యామల, ప్రతాప్‌రెడ్డి, సుబ్బలక్ష్మీ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోట్లు వెచ్చించి.. వినియోగం మరచి

- నిరుపయోగంగా వసతిగృహాలు
- ఏపుగా పెరిగిన చెట్లు, పేరుకుపోతున్న చెత్తాచెదారం
- పట్టించుకోని అధికారులు



నిరుపయోగంగా ఉన్న బీటీ కాలేజీ బాలుర వసతిగృహం

మదనపల్లె సిటీ: ఎంతో ఘన చరిత్ర కలిగిన బీటీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన వసతిగృహాలు నిరుపయోగంగా మారాయి. పేద విద్యార్థులకు విద్యతో పాటు వసతి కల్పించాలన్న తలంపుతో నిర్మించిన వసతి గృహాలు వృథాగా దర్శనమిస్తున్నాయి. అధికారుల ముందుచూపు లేని కారణంగా ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారాయి. పరిసరాల్లో చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి అడవిని తలపిస్తోంది. దీంతో ఈ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. కాలేజీ ఆవరణలో 2012లో యూజీసీ నిధులతో రూ.1.40 కోట్లతో బాల, బాలికలకు వేర్వేరుగా వసతి గృహాలు నిర్మించారు. అప్పట్లో కాలేజీలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వసతిగృహాలు బాగా నడిచాయి. నాలుగేళ్లుగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. దీంతో వసతిగృహాలు నిరుపయోగంగా మారాయి. ప్రజా ప్రతినిధులు వీటి వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అవి కలహీనంగా మిగిలాయి. అధికారులు అద్దె భవనాలపై చూపుతున్న ప్రేమ సొంత వాటిపై చూపడం లేదు. వీటి నిర్వహణ బాధ్యతను కాలేజీ యాజమాన్యం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ భవనాలను ప్రభుత్వ హాస్టల్స్‌కు వినియోగిస్తే విద్యార్థులకు మరింత ప్రయోజనంగా ఉంటాయి.

అద్దె భవనాలు, ఇరుకు గదుల్లో హాస్టళ్లు

మదనపల్లె పట్టణంలో బీసీ ,ఎస్సీ, ఎస్టీ కళాశాలల బాలుర వసతిగృహాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. అద్దె భవనాల్లో హాస్టల్స్‌లో విద్యార్థులకు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకు గదులతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సరిపడ స్నానపు గదులు, మరుగుదొడ్లు లేవు. దీంతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.

విద్యార్థులు లేకనే మూసేశాం



కాలేజీలో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో వసతిగృహాలు మూతపడ్డాయి. విద్యార్థుల సంఖ్య పెరిగితే వాటిని మళ్లీ వినిమోగంలోకి తెస్తాము.

–వై.ఎస్.మునిరత్నం,కరస్పాండెంట్, బీటీ కాలేజీ

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేద్దాం

మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న చక్రధర్, చిన్న ఎల్లప్ప తదితరులు

కలికిరి(వాల్మీకిపురం): క్షేత్ర స్థాయిలో వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా పని చేద్దామని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని పీలేరు, కలికిరి మండలాలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలకు నూతనంగా నియమితులైన నాయకులు వాల్మీకిపురంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయకుండా చంద్రబాబు చేస్తున్న మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళదామని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని మండిపడ్డారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులం, మతం, పార్టీ చూడకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేశారని గుర్తుచేశారు.

సన్మానం

వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన పీలేరు పట్టణానికి చెందిన సుంకర చక్రధర్(చక్రి), వైఎస్సార్‌టీయూసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చిన్నకంపల్లి చిన్న ఎల్లప్ప, నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన రామచంద్రయ్య, కలికిరి మండల క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన క్రిష్ణమూర్తి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులుగా నియమితులైన సహదేవయ్య తదితరులు మాజీ ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. పీలేరు, కలికిరి మండలాల వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌లు దండు జగన్‌మోహన్ రెడ్డి, చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, నాయకులు ఆనంద, ఎస్టీడీ హరి, చిన్నా, లోకనాథరెడ్డి, షాకీర్, మహేంద్రరెడ్డి, జహీద్, మునిరెడ్డి, శామ్యూల్, వెంకటరమణ, రమణ, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంతాపం

వాల్మీకిపురం పట్టణ పరిధిలోని కొత్తపేట వీధికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఆసిఫ్ (30) ఆదివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న చింతల రామచంద్రారెడ్డి సోమవారం వారి ఇంటికెళ్లి ఆసిఫ్ మృతదేహానికి నివాళులు అర్పించారు. ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, వాల్మీకిపురం ఉప సర్పంచ్ బిడ్డల కేశవ రెడ్డి, అమీన్ పీర్, సైపుల్లా, ఇలియాజ్, శ్రీరాములు రెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

సమర్థవంతమైన నాయకుడిని కోల్పోయాం



కిట్టన్న మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

పెద్దతిప్పసముద్రం: సమర్థవంతమైన నాయకుడు కిట్టన్న అని, ప్రజాదరణ పొందిన ఆయనను కోల్పోయామని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మండలంలోని సంపతికోట పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యుడు కిట్టన్న అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మృతుడి భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు మహమూద్, ఉంగరాల శివన్న, కొట్టి మల్లికార్జున, పట్టెరిక శంకర్, డ్రిప్ రమణ, హరిప్రసాద్, సుబ్బిరెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, మధు, రవీంద్రారెడ్డి, కార్యం చంద్రశేఖర్, పూల గిరీష్, ఉత్తన్న, రహంతుల్లా, కేశవ్, వెంకట్, ఖాదర్‌వలి, ఉత్తన్న, నాగార్జునరెడ్డి, మధు, రాజశేఖర్, రమణారెడ్డి, మేకల చంద్ర, అయూబ్, చౌడప్ప, అమరనాథ్‌రెడ్డి, మస్తాన్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మాదిగల సమస్యలపై పోరాడుతాం

కేవీపల్లె : మాదిగల సమస్యలపై ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాడుతామని ఏపీ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ముల్లంగి చంద్రయ్య తెలిపారు. సోమవారం మండలంలోని గరిమిట్టలో ఏపీ ఎమ్మార్పీఎస్ 32వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు ఎంతో మంది నాయకులు అమరులయ్యారని తెలిపారు. ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాసులు, నాగేశ్వరయ్య, అశోక్, శేషాద్రి, మల్లికార్జున, ఆంజనేయలు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె: మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఆ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. హరిత సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి డానియల్ మాదిగ ఎమ్మార్పీఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, బొజ్జప్ప, గొపిదిన్నె మల్లికార్జున, గంగాధర్,కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి సమష్టి కృషి



మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బోకె అందజేస్తున్న సుంకర చక్రధర్

పీలేరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమష్టి కృషి చేయాలని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధిగా సుంకర చక్రధర్, వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిన్నయల్లప్ప నియమితులయ్యారు. దీంతో వారు సోమవారం మాజీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు దండు జగన్‌మోహన్‌రెడ్డి, ఆనంద్, కాలనీచిన్న, పి. ద్వారకనాథరెడ్డి, లోకనాథరెడ్డి, భువనేశ్వర్‌రెడ్డి, పాపిరెడ్డి, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐతో విప్లవాత్మక మార్పులు

మదనపల్లె రూరల్ : ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) పట్టణ అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల్లో విప్లవాత్మక మార్పులు తెస్తోందని ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ మహేంద్రన్ అన్నారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఆరు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్స్, ఫ్యాకల్టీకి బోధనపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. డాక్టర్ మహేంద్రన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో ఏఐ వనరుల కేటాయింపును ఆప్టిమైజ్ చేస్తోందని తెలిపారు. ప్రొఫెసర్ ఎం.ఎస్.రజనీకాంత్, కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ సురభి రమాదేవి, కోఆర్డినేటర్ కవిత, అధ్యాపకులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

బుద్ధ విగ్రహ ధ్వంసంపై దర్యాప్తు చేయాలి



ఐక్యత చాటుతున్న ప్రజాసంఘాల నాయకులు

మదనపల్లె రూరల్ : మండలంలోని అంకిశెట్టిపల్లె బుద్ధవిహార్ కొండపై బుద్ధుడ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని మదనపల్లె ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎస్టీయూ భవనంలో బుద్ధ విగ్రహ ధ్వంసం పోలీసుల చర్యలు అంశంపై చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధుని కొండపై గతంలోనూ మూడు విగ్రహాలను, సీసీ కెమెరాలను, వాటర్ పైప్‌లైన్స్‌ను ధ్వంసం చేశారని, దీనిపై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయన్నారు. వీటిపై పోలీసులు సరిగ్గా స్పందించకపోవడంతో, దుండగులు మరింత బరితెగించి నాలుగోసారి మరో బుద్ధవిగ్రహాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. సీఐ కళావెంకటరమణ కేసును తప్పుదోవ పట్టించి, నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బుద్ధ విగ్రహ ధ్వంసంపై నిర్వాహకుల వద్ద ఫిర్యాదు తీసుకోకుండా, వీఆర్వో వద్ద ఫిర్యాదు తీసుకుని, నామమాత్రపు కేసు నమోదుచేశారన్నారు. నిందితులను శిక్షించాలని డిమాండ్ చేసిన బౌద్ధ ఉపాసకులు పీటీయం శివప్రసాద్‌పై అక్రమ కేసు నమోదు చేశారని తెలిపారు. అన్నమయ్యజిల్లాలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పౌరహక్కులను గాలికి వదిలేసి సొంత రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారని మండిపడ్డారు. కులమహానాడు యమలా సుదర్శనం, సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్.నరసింహులు, సీపీఎం పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, బీఎస్పీ బాలాజీ, బాస్ కె.వి.రమణ, బహుజనసేన శ్రీచందు, గిరిజన సమాఖ్య కోనేటి దివాకర్, వాల్మీకిసంఘం సుదర్శనం, సింహ, చేనేత సంఘం నాయకులు నాగరాజు, నూర్ ఆలం, కురుబసంఘం నాయకులు శివకుమార్ పాల్గొన్నారు.

'వెలుగు' సేవలు మరింత విస్తృతం చేస్తాం

మదనపల్లె సిటీ: వెలుగు సంస్థ ద్వారా సేవలు విస్తృతం చేస్తామని వెలుగు కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక అమ్మచెరువుమిట్టవద్దనున్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో 28వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. 1997లో 15 మంది దివ్యాంగ విద్యార్థులతో ప్రారంభించి నేడు 150 మంది విద్యార్థులతో పాటు వృద్ధాశ్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెలుగు ఫౌండర్ పద్మజ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, స్వీటీ, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాలమహానాడు నాయకులు

మదనపల్లె రూరల్ : మండలంలోని కొత్తపల్లె పంచాయతీ దండువారిపల్లెలో దళితులు శ్మశానవాటిక స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వ స్థలం కేటాయించాలని మాలమహానాడు జాతీయ నాయకులు యమలా సుదర్శనం, తహసీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డిని కోరారు. సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దండువారిపల్లెలో 25 దళిత కుటుంబాలకు పైగా ఉన్నాయన్నారు. ఇళ్లల్లో ఎవరైనా చనిపోతే, అంత్యక్రియలు చేసేందుకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులు దృష్టిపెట్టి గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని కోరారు. మాలమహానాడు ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు గుండా మనోహర్, యమలాచంద్రయ్య, రామచంద్ర, మోహన్, పాల్గొన్నారు.

ఆర్వోబీ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

పీలేరు : పీలేరు పట్టణంలో రెండు ఆర్వోబీ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని వివిధ సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ శివకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండేళ్లకు పైగా ఆర్వోబీల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని పేర్కొన్నారు. దుమ్ము ధూళితో పట్టణ ప్రజలు శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. ఎల్‌బీఎస్ రోడ్డు, చిత్తూరు రోడ్డు మార్గాల్లో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

మహతి ఫార్మసీ కళాశాల గుర్తింపు రద్దుచేయాలి



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మదనపల్లె రూరల్ : ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తూ, కాలేజీ ఫీజు, ల్యాబ్, ఫేర్‌వెల్ డే.. రకరకాల పేర్లతో వసూళ్లకు పాల్పడుతున్న మహతి ఫార్మసీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంతో పాటు గుర్తింపును రద్దుచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ సర్వేపల్లె డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ ఫార్మసీ కళాశాల యాజమాన్యం ఒకో విద్యార్థి నుంచి రకరకాల ఫంక్షన్ల పేరుతో ఒకో విద్యార్థి నుంచి రూ.2వేలు వసూలుచేస్తోందన్నారు. కాలేజీ ఫంక్షన్లు విద్యార్థుల డబ్బులతో నిర్వహించడమేంటని ప్రశ్నించారు. యూజీసీ, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా యాజమాన్యం కళాశాలను నడుపుతోందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజులు దశలవారీగా విడుదల చేస్తామని రాష్ట్రప్రభుత్వం చెపుతున్నప్పటికీ, కళాశాల యాజమాన్యం దానికి, తమకు ఎలాంటి సంబంధం లేదని, ఫీజు విద్యార్థులే కట్టాలని ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఫీజు కట్టని విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, తరగతి గదుల్లో నిల్చోబెట్టి ఫొటోలు తీయడం, పరీక్షల సమయంలో గంటల తరబడి సమయాన్ని వృథా చేయిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే స్థితికి వచ్చిందంటే, కళాశాల యాజమాన్యం వేధింపులు ఏవిధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ్, సహాయ కార్యదర్శి అఫ్రిద్, సభ్యులు జయబాబు, సమీర్, నాని, సుల్తాన్ పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి నిధులతో తాగునీటి బోరు



పోతబోలు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో నిసార్‌అహ్మద్

మదనపల్లె రూరల్ : మండలంలోని పోతబోలు పంచాయతీ మల్లయ్యదేవరపల్లెలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నిధులతో వేస్తున్న తాగునీటి బోరును నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్యదేవరపల్లెలో తాగునీటి సమస్యపై గ్రామస్తులు తనను కలిశారని, ఈ విషయాన్ని తాను ఎంపీ మిథున్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించిన ఆయన రూ.5లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. సోమవారం పోతబోలు సర్పంచ్ ఈశ్వరయ్య, ఎంపీటీసీ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ రత్నమయ్య, పోతబోలు నాగరాజ తదితరులతో కలిసి బోరు ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, తాగునీటి సమస్య తెలిపిన వెంటనే ఎంపీ నిధులు మంజూరు చేయడంపై ఎంపీ మిథున్‌రెడ్డి, సమన్వయకర్త నిసార్‌అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు రేవంత్, లక్ష్మన్న, కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్, హరినాయక్, నర్సింహులు, మల్లికార్జున, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

పప్పుజాతి పశుగ్రాసంతో అధిక పాల దిగుబడి

తంబళ్లపల్లె: పాడి ఆవులకు పప్పుజాతి పశుగ్రాసం ఇవ్వడంతో అధిక పాల దిగుబడి పొందవచ్చునని పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ సుమిత్ర తెలిపారు. స్థానిక పశువైద్యశాలలో పశుగ్రాస వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. వారం రోజుల పాటు పాడి రైతులకు పశుగ్రాస పెంపకంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నేలను బట్టి అనువైన పశుగ్రాసం పెంపకం, పప్పుజాతి పిల్లి పెసర, అలసంద, అవిశ వంటి పశుగ్రాస పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రొటీన్స్ ఉన్న పశుగ్రాసం ఇవ్వడం వల్ల అధిక పాలదిగుబడితో ఆదాయం పొందవచ్చునని రైతులకు వివరించారు. కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కలికిరి: పశువులకు పచ్చి, ఎండు గడ్డి సమపాళ్లలో ఇచ్చినప్పుడే అధిక పాల దిగుబడి సాధించవచ్చని కలికిరి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటమునినాయుడు తెలిపారు. మండలంలోని గుండ్లూరు రైతు సేవా కేంద్రంలో సోమవారం పశుగ్రాస వారోత్సవాలు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు ప్రతి ఒక్కరూ గడ్డి కత్తిరించే యంత్రాలను తీసుకోవాలని, ప్రభుత్వ రాయితీ కూడా ఇస్తుందని తెలిపారు. పశుగ్రాస ప్రాముఖ్యతపై పశువైద్యాధికారులు గిరినాథ్ రెడ్డి, కీర్తి, జగన్ మోహన్ రెడ్డిలు పాడి రైతులకు వివరించారు. పశు సహాయ సిబ్బంది చంద్రబాబు, వంశీ పాల్గొన్నారు.

నీటితొట్టెలకు నీటి వసతి ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..



నీటి తొట్టెలో నీళ్లు నింపుతున్న అధికారులు

గుర్రంకొండ: గుర్రంకొండ పంచాయతీ చిట్టిబోయనపల్లెలో పశువుల నీటి తొట్టెలకు అధికారులు నీటి వసతి ఏర్పాటు చేశారు. సోమవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన 'నీటితొట్ల వెలవెల... పశువులు విలవిల' అన్నవార్తకు అధికారులు స్పందించారు. ఈవోపీఆర్‌డీ బ్రహ్మానందరెడ్డి, పంచాయతీ ఈవో శ్రీహరి ఆధ్వర్యంలో పైపులైను పనులు చేపట్టారు. పంచాయతీ తాగునీటి సరఫరా పైప్‌లైన్ నుంచి జేసీబీలతో గుంతలు తవ్వించారు. పైప్‌లైన్ నుంచి పశువుల తాగునీటి తొట్టెలకు కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి నిస్సార్, సిబ్బంది పాల్గొన్నారు.

దారి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి నరసింహులు తదితరులు

మదనపల్లె రూరల్ : కొత్తవారిపల్లె పంచాయతీ ఆర్.సీ.వడ్డిపల్లెలో 40 ఏళ్లుగా గ్రామస్తులు ఉపయోగిస్తున్న దారిలో అక్రమంగా ప్రహరీ నిర్మించడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్.నరసింహులు, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌ను కోరారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల నుంచి ప్రజాసమస్యలపై అర్జీలు స్వీకరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్. నరసింహులు, ఆర్.సీ.వడ్డిపల్లె గ్రామస్తులతో కలిసి దారి మూసివేతపై అర్జీ సమర్పించారు. దారి మూసివేతతో ఏడు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, న్యాయం చేయాల్సిందిగా కోరారు.

- పెద్దతిప్పసముద్రం మండలం మల్లెల గ్రామానికి చెందిన మారెడ్డి గంగిరెడ్డి, తాతల కాలం నుంచీ వెళుతున్న దారిలో వెళ్లకూడదని, గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జన్యం చేస్తున్నారని, తమకు న్యాయం చేయాల్సిందిగా సబ్ కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

-హంద్రీ-నీవా కాలువ నిర్మాణానికి పదేళ్ల క్రితం తీసుకున్న భూమికి పరిహారం డబ్బులు చెల్లించలేదని, తక్షణమే వాటిని మంజూరు చేయాల్సిందిగా చిత్తూరుజిల్లా వి.కోట మండలం అదినేపల్లెకు చెందిన రైతు సాలమ్మవారి శ్రీరాములు సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌కు ఫిర్యాదుచేశారు.

- మదనపల్లె పట్టణం శివాజీనగర్‌లో నివాసం ఉంటున్న జే.రమణ, 14 సంవత్సరాలుగా తాను ఇండేన్ గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్నానని, ప్రభుత్వం మంజూరుచేస్తున్న సబ్సిడీ మొత్తం తన బ్యాంకు ఖాతాకు జమకావడం లేదని, ఇప్పించాల్సిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లావ్యాప్తంగా సమస్య పరిష్కారం కోసం సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చారు.